THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 303 ** హైద్రాబాద్, శనివారం, 20-11-1965 ** 4 పేజీలు 7 పైసలు

కేంద్రమంత్రుల పర్యటనల వ్యయం

ఈయేడు మొదటి నాల్గు నెలల్లోనే రు. 2.2 లక్షలు

న్యూఢిల్లీ, నవంబరు 19

కేంద్రమంత్రులు, డిప్యూటీమంత్రులు, పార్లమెంటరీ కార్యదర్శులు జరిపిన పర్యటనలకుగాను-విదేశీ పర్యటనలతోసహా-1965-66 సంవత్సరంలో 1965 జూలై వరకూ తేలిన లెక్కప్రకారం రు 228405 లు వ్యయమైంది. 1964-65 లో ఈ వ్యయం రు 939157 ఉంది. 1963-64 లో రు 772862, 62-63 లో రు 826532 ఈ వ్యయం ఉన్నట్లుకూడా లోకసభలో నేడు తెలుపబడింది.

మంగళవారం కంకణ సూర్యగ్రహణం

న్యూఢిల్లీ, నవం 19

28 వ తేదీ మంగళవారమునాడు సంభవించనున్న సూర్యగ్రహణము భారతదేశమందలి అన్ని ప్రాంతములకు కనిపిస్తుంది. ఇది ఉదయం 7గంటల ప్రాంతమున ప్రారంభమై 9 పై చిలుకు వరకు విడుస్తుంది. ఈ గ్రహణము "కంకణగ్రహము" అయితే కంకణ రూపముమాత్రం ఉత్తరభారతమునకు కనిపిస్తుంది. ఉదయం 8-54 మొదలు 7 వరకు పట్టుమొదలై విడుపు 9-08 నుంచి 9-52 వరకు ఉంటుంది గ్రహణం మనదేశంలో 8-01 మొదలు 8-17 వరకు కనిపిస్తుంది. కంకణగ్రహణమంటే చుట్టునూ సూర్యునిఅంచు కనిపిస్తూ మధ్యభాగమును చంద్రబింబం ఆచ్ఛాదించి ఉండే కేవల గ్రహణం.

వచ్చేయేడు కేంద్ర సహాయంలో కొంత కోత ఉండే సూచన

శాసనసభా కాంగ్రెసుపార్టీ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రస్తావన

శాసనమండలి ఉప ఎన్నికకు కేంద్రఅభ్యర్థిగా శ్రీ జి. రామయ్య నిర్ణయం

హైదరాబాద్, నవంబరు 19

ఆంధ్రప్రదేశ్ చతుర్థ పంచవర్ష ప్రణాళిక తొలి సంవత్సరానికి కేంద్రం అందజేయ దలిచిన 50 కోట్ల సాయములో కూడా బహుశా కొంత కోత ఉండవచ్చునేమోనని ఈవేళ కాంగ్రెసు శాసనసభాపార్టీ సమావేశములో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బాసు బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

ప్లానింగ్ కమిషన్‌తో తమ చర్చల అంశాలను గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశములో విపులంగా వివరించారని తెలుస్తున్నది. ప్లానింగ్‌కమిషన్ 1966 1967 సంవత్సర ప్రణాళికకు 79.25 కోట్లు అంచనాను స్థిరపరిచి ఉన్న విషయము పాఠకులెరిగినదే.

రాష్ట్రములో పటిష్ట పరిస్థితిని గురించి కూడా ముఖ్యమంత్రి ఈసమావేశములో ప్రస్తావించినట్లు తెలుస్తున్నది. కాటకస్థితి దృష్ట్యా ప్రభుత్వము తీసుకోదలిచిన చర్యలిక్కూడా ఆయన పేర్కొన్నారు.

శాసనసభలో ప్రవేశపెట్టబడనున్న యూనివర్సిటీల సవరణ బిల్లులో నెల్లూరు నిర్మాణాన్ని గురించి స్వల్పమైన మార్పులకు మాత్రము ముఖ్యమంత్రి ఆమోదము తెలిపారని పెద్ద మార్పులేమీ ఉండబోవని తెలిపారని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, పంజాబు ప్రజలవద్ద బంగారం అధికముగా ఉన్నదని కేంద్రాధికారులు ఉద్దేశపడుతున్నారంటూ ముఖ్యమంత్రి బంగారు బాండ్ల పథకాన్ని విజయవంతము చేయడానికి రాష్ట్రం గరిష్ఠ కృషి జరపాలన్నారు.

ముఖ్యమంత్రి విజ్ఞప్తి పాటించి శాసనసభా కాంగ్రెసు పార్టీ సమావేశములోకే 9765 గ్రామాల బంగారం వివరాల్ని సభ్యులు ప్రకటించారు మంత్రులు శ్రీయుతులు డా॥ చెన్నారెడ్డి, రామచంద్రారెడ్డి, ఎస్. సుబ్బారెడ్డి, బలరామిరెడ్డి తలో కక 200 గ్రామములు, శ్రీచెరుకూరి నాయుడు, డా॥ లక్ష్మీనరసయ్య రెండొక 500 గ్రామములు, శ్రీమతి ఎస్. ఎస్. దేవి వెయ్యి గ్రామములు. శ్రీ గోకరాజు బంగారాజు 600, వి. రాఘవరెడ్డి 880, దశరథరెడ్డి 500 గ్రామములు వివరాలు ప్రకటించారు.

శ్రీ జి. వి. వెంకన్న, శ్రీ బి. వి. సుబ్బరాజు, శ్రీ మాల కొండారెడ్డి కాంగ్రెసు శాసనసభా పార్టీలో చేర్చుకోడానికి ముఖ్యమంత్రి సిఫారసు చేశారు.

పన్నుల ప్రతిపాదనలు, రేషనింగుల్ని గురించి పరిశీలించేందుకు 24వ తేదీన తిరిగి శాసనసభ కాంగ్రెసుపార్టీ సమావేశమవుతుంది.

శాసనమండలి ఉప ఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థి

శ్రీ కె. వెంకటస్వామి

శాసనమండలిలో ఏర్పడిన ఖాళీకి జరిగే ఉప ఎన్నికకుగాను ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల కమిటీ ఈవేళ కర్నూలు మునిసిపల్ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు శ్రీ పి. రామయ్యను అభ్యర్థిగా నిర్ణయించింది.

.....

110 మంది పంజాబీ పౌరులు అదృశ్యం

ఫజిల్కా రంగంలో పాక్ సేనల అఘాయిత్యం గురించి ముఖ్యమంత్రి వివరణ

చండీగఢ్, నవం 19

ఫిరోజ్‌పూర్ జిల్లాలోని ఫజిల్కా రంగంలో ఝూంగర్, చిస్టి-సాగా, గ్రామాలపై పాకిస్తాన్ సేనలు దాడి చేసి వాటిని ఆక్రమించుకున్న సెప్టెంబరు 6 నుండి ఆ గ్రామాలకు చెందిన 110 మంది స్త్రీ పురుషులు జాడలేదని నేడు పంజాబ్ విధానసభలో ముఖ్యమంత్రి శ్రీ రాంకిషన్ తెలియజేశారు

అకాలీ పార్టీ నాయకుడు గుర్నాం సింగ్ ప్రభుత్వ దృష్టి నాకర్షిస్తూ తెచ్చిన ప్రతిపాదనకు జవాబిస్తూ శ్రీ రాంకిషన్ ఈ వివరాలు తెలిపారు. అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంఘం ద్వారా ఈ కనిపించనివారి జాడలకై తేల్చడానికి కృషి చేయవలసిందిగా కేంద్రాన్ని కోరినట్లు కూడా ఆయన చెప్పారు.

... .

మియాజ్ వీర్‌లో 39 మంది పాక్ సైనికులు హతం

జైపూర్, నవంబరు 19

మియాజ్‌పూర్ చౌకీని మనసేనలు తిరిగి స్వాధీనము చేసుకున్నప్పుడు జరిగిన సంఘర్షణలో 69 మంది పాకిస్తానీ సైనికులు చిక్కుబడడమేకాక 89మంది పాక్ సైనికులు చనిపోయినట్లుకూడా నేడు తెలియవచ్చింది.

——

శ్రీ చైనానీ పునుక ఆపరేషన్

బొంబాయి, నవంబరు 19

గత ఆదివారము రాత్రి మెరైన్ డ్రయివ్‌లో కారు ఢీకొని తీవ్రగాయాలకు లోనైన బొంబాయి ప్రధాన న్యాయమూర్తి శ్రీ హెచ్. కె. చైనానికి ఈవేళ పునుకమీద ఆపరేషన్ జరిగింది.

శాసనమండలి సెషన్ ప్రారంభం

శ్రీ వెంకటస్వామి సంతాపం

హైదరాబాదు, నవం 19

రాష్ట్ర శాసనమండలి శీతాకాల సమావేశం ఈ సాయింత్రం ప్రారంభమై మండలి సభ్యుడు శ్రీ కె వెంకటస్వామి మృతికి సంతాపం వెల్లడించిన అనంతరం వాయిదా పడింది.

అంతకుపూర్వం ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్థిక మంత్రి డా॥ చెన్నారెడ్డి గడచిన ఆర్థిక సంవత్సరంలో రివెన్యూలోటును భర్తీ చేసుకోడానికిగాను వాల్తేరు పైపాన్స్ కమిషన్ రు. 6.80 కోట్లు కేటాయించిందని తెలిపారు.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాద్

1966 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 24-11-65 లోపు 8 ఫేసిస్ ఎలక్ట్రిక్ శాశ్వతమైన ఏర్పాటుకు కొటేషన్లు కోరబడుచున్నవి.

వివరములు గౌరవ కార్యదర్శి ఎగ్జిబిషన్ సొసైటీ, ముకరంజాహాల్, హైదరాబాద్ టెలిఫోన్: 41558 నుండి పొందవచ్చును.

(EX 66-4)

నగరంలో పాల సప్లయి వివరాలు

రాష్ట్రమంతటిలో 1879 మంది జన్మఖైదీలు

హైదరాబాదు, నవం 19

నగరంలో పాల సప్లయి పథకం క్రింద 10 వేల కార్డు హోల్డర్లకు-అంటే దాదాపు 50 వేల మందికి ప్రజలకు కల్తీలేని పాలు సరఫరా చేయబడుతున్నాయనీ నగరంలోని 16 అసుపత్రులకూ 2 వేల 500 లిటర్లు, వరోలో 85 సంస్థలకు 2 వేల లిటర్లు కూడా సప్లయి అవుతున్నాయనీ నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా ఆహార వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ పాల సప్లయిని అధికం చేయడానికి ఉద్దేశించి నిర్మాణమౌతున్న పాల నిలువ కేంద్రం 996 పని ప్రారంభిస్తే జంటనగరాలకు 25 వేలమంది 80 వేల లిటర్ల పాలు సప్లయిచేసే అవకాశం ఉంటుందన్నారు.

1964 లో వరదలకు పాడైనరోడ్డు తదితర రవాణాసౌకర్యాల మరమ్మతులకుగాను జిల్లా పరిషత్తులకు, పంచాయతీ సమితులకు రు. 5687000 లు మంజూరయ్యాయనీ మున్సిపాలిటీలకేమి ఇందుకై మంజూరుచేయలేదనీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య మరో ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

రాష్ట్రంలోని జైళ్ళలో 1549 మంది యావజ్జీవ ఖైదులకు విధింపబడిన వారుండేవారనీ బోర్డు సిఫారసులపై వారిలో 82 మందిని 1962 లోను 71 మందిని 1963లోను 67మందిని 1964 లోను విడుదల చేశామనీ మరో ప్రశ్నకు న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తెలియజేశారు.

శాసన సభలో ప్రశ్నల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నిన్నటి దినము శ్రీ వీరయ్య అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ హైదరాబాద్, విశాఖపట్నం జిల్లాల్లో కలెక్టర్లకు పని వివరీకముగా పెరిగినందున వారికి సహాయముచేయ నిమిత్తం జాయింట్ కలెక్టర్లను నియమించామేకాని ప్రతి జిల్లాకు ఒక జాయింటు కలెక్టరును నియమించలేమని తెలిపారు.

1964-65 లో ప్రభుత్వోద్యోగుల విషయంలో క్రమశిక్షణ క్రింద చర్యతీసికొనుటకై 86 కేసులు ట్రిబ్యునల్‌కు పంపబడ్డాయని ముఖ్యమంత్రి జవాబు చెప్పారు. ఈ కేసులన్నిటికీ కూడా 180 రూపాయలు అతకుమించి జీతముపొందు ప్రభుత్వోద్యోగులలోని దుర్నడవడిక విషయమై ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీస్ చట్టము క్రింద చర్యతీసికొనుటకు ట్రిబ్యునల్‌కు పంపబడ్డాయని ముఖ్యమంత్రి చెప్పారు ఈ 86 కేసులలో 11 కేసులు 1964-65 లోనే పరిష్కరింపబడ్డాయని ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సత్యనారాయణ రాజుకు జవాబిస్తూ వీటిలో 20 కేసులు 1964లో అవినీతి నిరోధక శాఖవారు పట్టుకొన్నదని, ఇందులో మూడు గజెటెడ్ ఉద్యోగులకు సంబంధించినవని వీరిలో ఇద్దరు ప్రభుత్వ ఆస్తులు సూపరింటెండెంటులని ఒకరు అసిస్టెంటు ఇంజనీరని, 19 కేసులు నాన్ గజెటెడ్ ఉద్యోగులకు సంబంధించినవని, వీరిలో ఇద్దరు శిక్షింపబడ్డారని ఇద్దరు వదలివేయబడ్డారని చెప్పారు.

——

"బలిపీఠం" నవలకు అకాడమీ బహుమతి

హైదరాబాదు, నవం 19

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ 1965 సంవత్సరానికి ఉత్తమ నవలగా శ్రీ మతి ముప్పాళ్ళ రంగనాయకమ్మ రచించిన "బలిపీఠం" నిర్ణయించి 1116 లు బహుమతిని ప్రకటించారు.

ప్రపంచ రాజ్యాల రక్షణ బలాబలాలు

లండన్ సంస్థ ప్రచురణ: అన్ని దేశాలకన్న రక్షణ సన్నాహాల్లో చైనాపై చేయి

లండన్, నవం 19

లండన్‌లోని కీలక వ్యవహారాల అధ్యయన సంస్థవారు ప్రపంచ దేశాల రక్షణ వివరాలనుగురించి నేడు వెల్లడించిన పరిశోధనాంశాలనుబట్టి భారతదేశం తేల్చదలచెటులో 4.7 శాతం రక్షణకు వ్యయపరుస్తున్నట్లు తెలుపబడింది. అలాగే భారతదేశ సైనిక బలం ప్రపంచంలో నాల్గవ పెద్దసైనిక బలమనీ మొత్తం 869 వేల సైనికులున్నారనీ ఆ నివేదికలో తెలిపారు. భారతదేశపు 1965-66 రక్షణ అంచనాలు రు. 9952 మిలియన్లనికూడా ఆ ప్రచురణలో ఉంది.

ఈ ప్రచురణలో వివరింపబడినట్లు ఆయా ప్రపంచదేశాల రక్షణవ్యయం శాతం, సైనికబలం, వర్తమాన రక్షణ అంచనాల వివరాలు వరుసగా ఇలా ఉన్నాయి;

అమెరికా 8.9 శాతం, 76 లక్షల 60 వేలు, 52200 మిలియన్ డాలర్లు; రష్యా 6.7 శాతం, 81 లక్షల 50 వేలు, 14400 మిలియన్ డాలర్లు; బ్రిటన్ 6.7 శాతం. 440 వేలు, 5988 మిలియన్ డాలర్లు; పాకిస్తాన్ 8 2 శాతం, 208 వేలు కాక 70 వేల పారా మిలటరీదళాలు, 289 మిలియన్ డాలర్లు; చైనా సైన్యం లక్షలాది ఇరెగ్యులర్స్ కాక నికరమైన సైనికులు 24 లక్షల 86 వేలు; ఫ్రాన్స్ 5.1 శాతం 557 వేల సైన్యము; పశ్చిమజర్మనీ 5 శాతం, 488 వేల సైన్యం; జపాన్ 1.1 శాతం, ఇజ్రాయిల్ 10.7 శాతం. ఇండొనీషియా 8 9 శాతం.

ఈ నివేదికతోపాటు పరిశోధనాంశాలనుకూడా లండన్ సంస్థ ప్రచురించింది దూరప్రక్షేపణల పగిరా వ్యూహసంపన్నతలో అమెరికా కన్న రష్యాదే పైచేయి అనీ, వైనా వ్యూహసంపన్నత ఏమీ పెరుగలేదనీ భారతదేశం మినహా ఆసియా మధ్య ప్రాచ్యదేశాలు బలోపేతదేశాలకన్న రక్షణకు ఎక్కువ వ్యయ పరుస్తున్నాయనీ, నాటోరాజ్యాలు వార్సాసంధి రాజ్యాల సైనికబలం తగ్గుముఖంలో ఉన్నదనీ ఆ సంస్థ ప్రచురణలో తెలుపబడింది. చైనాకు విమానబలం చాలా తక్కువనీ అయినా ఏదేశం సహాయం లేకుండా స్వయంగానే చైనాలో ఇటీవలగా అధునాతనమైన టాంకులు, యుద్ధవిమానాలు. ఖండాంతర్గాముల నిర్మాణం జోరుగా సాగించబడుతున్నదనీ లండన్‌సంస్థ నివేదికలో తెలుపబడింది.

—

నగరంలో వ్రాత ప్రతుల గ్రంథాలయం

హైదరాబాదు, నవం 19

హైదరాబాదులో వ్రాత ప్రతుల గ్రంథాలయాన్ని ఏర్పాటుచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెడుతున్నది.

ఇందుకై అన్నిభాషలకు సంబంధించిన వ్రాత ప్రతులను సంపాదించేందుకు పబ్లిక్ గ్రంథాలయాల డైరెక్టరును ఆదేశించారు.

....

ఇద్దరు తూర్పు పాక్ సైనికుల వధ

షిల్లాంగ్, నవం 19

నిన్న మధ్యాహ్నం 8-20 గంటలకు భారత సరిహద్దుదళం వారు స్వీయరక్షణార్థమై కాల్పులు జరుపగా త్రిపురా సరిహద్దులోని సోనామోరాకు ఉత్తరంగా కలామ్‌చేరా సమీపములో యిద్దరు తూర్పు పాకిస్తాన్ రైఫిల్సు సైనికులు మరణించారు. ఇక్కడ భారతగస్తీ బృందం తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్‌వారు 60 రౌండ్లు కాల్చారు భారత సైనికుల వైపు ఎట్టినష్టంలుగలేదు.

తెలంగాణా ఇనాముల బిలు రద్దు

శాసనసభ మండలుల సంయుక్త సెలెక్టుకమిటీ సిఫార్సులు

హైదరాబాదు, నవం 19

ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతము)లో ఇనాములిల్లును రద్దుచేయు దృష్ట్యా శాసనసభ మండలుల సంయుక్త సెలెక్టు కమిటీవారు కొన్ని సమంజసమైన సవరణలుచేసి సమర్పించుకొన్న నివేదికను నిన్నటిదినము శాసనసభ వారికి అందజేయడమైంది.

ఏకగ్రీవంగా ఆమోదింపబడిన ఈ నివేదికకు స్వతంత్రపార్టి శ్రీ. రామచంద్రరావు దేశపాండే ఒక్కరు మాత్రము విముఖత చూపారు.

ఈ బిల్లులోని ముఖ్యాంశము తెలంగాణాలోని ఇనాములన్ని రద్దు చెయ్యబడాలని, ఇనాము భూములన్ని రైతువారి భూములుగా మార్చబడాలని.

కమిటీవారు సూచించిన ముఖ్య సవరణలు:

(1) కొన్ని సంస్థలకింద ఉండు ఇనాము భూములు రైతువారి పట్టా భూములుగా మార్చబడాలని (2)సంస్థ సేవా నిమిత్త మియబడ్డ భూములు విషయంలో సంస్థపేరిటో రైతువారి పట్టా ఇవ్వబడాలని, ఇనాందారు ఆ సంస్థకు సేవ చేసినకాలము ఆ భూమి అతని అధీనంలో ఉండాలని (3) పైన రెండువిధాలకింద రాకుండా ఇనాందారు ఆ భూమిని మరియొకరికి బదిలీచేసి యుండిన భూమి ఎవరికి బదిలీ చేయబడిదో అతని పేరుతో రైతువారీ పట్టా ఇవ్వబడాలని (4) మొదటి రెండురకాల క్రింద రాని "కబీజ్-ఇ-కదిమ్" ఇనామ్‌భూముల విషయంలోకూడా రైతువారీపట్టా లివ్వబడాలని (5) ఈ భూములు గుత్త కివ్వబడియుండిన, ఆ గుత్తా రద్దుకాకుండా నియమిత కాలంవరకు అట్లే జరగాలని, (6) ధర్మదేవాదాయ సంస్థలకింద ఉండు భూముల శిస్తు రేటు ఒక ప్రత్యేక సంఘము వారిచే వ్యాయముగా నిర్ణయింపబడునని సవరణలు చేయబడ్డాయి.

ఒకసంస్థపేరుతో రైతువారీ పట్టా ఇవ్వబడిన భూమిమీద ఏదైనా వ్యక్తికి శాశ్వత అక్రమిత అధికారముండిన, ఆభూమిని అతను సమానవిలువగల తన ఇతరపట్టా భూములతో బదిలీచేసికోవచ్చు. ఇందు నిమిత్తము ముందుగా ధర్మాదాయ డైరెక్టరు ఉత్తరువును పొందాలి.

....

నాఫాఫా నుండి గ్యాస్ తయారీ

దెహ్రాడూన్, నవం 19

వీధులలో దీపాలకు గృహావసరాలకు పనికివచ్చే గ్యాస్‌నుండి నాఫాఫా నుండి తయారు సేవిధానాన్ని భారత పెట్రోలియం సంస్థ కనిపెట్టింది.

వాణిజ్య పాదికపై ఈ గ్యాస్ తయారికి పైలెట్ ప్లాంటు ఒకటి సంవత్సరములోగా పనిచేయప్రారంభించగలదు.

.... —

యుగోస్లావియాతో నేపాల్ రాయబారి ఏర్పాటు

ఖాట్మాండు, నవంబరు 19

యుగోస్లావియాలో రాయబార స్థాయిని దౌత్యసంబంధాలు నెలకొల్పుకుంటున్నట్లు నేపాల్ ప్రకటించింది. ఇన్నాళ్ళు ఉభయదేశాల మధ్య మంత్రిస్థాయి దౌత్యసంబంధాలే వుండేవి.

బ్యాంకుల జాతీయకరణ

శాసనసభలో అనంపూర్ణ పరిశీలన

హైదరాబాద్, నవంబరు 19

అన్ని ప్రయివేటు షెడ్యూల్డు బ్యాంకుల్ని జాతీయము చేయాలంటూ మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వి. శ్రీకృష్ణ తెచ్చిన ప్రతిపాదనపై నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అసంపూర్ణముగా చర్చ జరిగింది.

చర్చను ప్రారంభిస్తూ శ్రీ శ్రీకృష్ణ 29కోట్ల మూలధనముగల ప్రయివేటు బ్యాంకులు 2వేల కోట్లపైగా డిపాజిట్లమీద కంట్రోలు చేస్తున్నాయనీ ఆహార ధాన్యాలతో సహా వివిధ వాయిదా వ్యాపారాలకు ఈ బ్యాంకులు 580 కోట్లు బాడాయనీ కాగా ఈ ప్రయివేటు బ్యాంకుల ఆధిపత్యము ఇంత విస్తృతముగా ఉన్నంతకాలము పామరవాదమూ, ప్రణాళికా ప్రగతి అసాధ్యమనీ వివరించారు. ప్రయివేటు బ్యాంకుల్ని జాతీయముచేస్తే వారికి ఇవ్వవలసే నష్టపరిహారముకూడాపెద్ద భారము కాదనీ ఇందుకు ఒక్కపాడాది లాభము సరిపడుతుందనీ శ్రీ శ్రీకృష్ణ కాలించారు.

శ్రీ డి. సి. కొండయ్య (కాం) బ్యాంకుల జాతీయకరణ ప్రతిపాదనలో పక్షపాతంచూపారు. కాని దేశములోని ఆర్థిక అవ్యవస్థకు అంతకూ ప్రయివేటు బ్యాంకులే కారణమనడం సరికాదన్నారు. బర్మాలోను, ఇండొనీషియాలోను బ్యాంకుల్ని జాతీయీకరించినా సమస్యలు తీరలేదని ఆయన ప్రస్తావించారు. స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ పి. రామగోపాల నాయుడు బ్యాంకుల జాతీయీకరణ పనికి రాదన్నారు. ప్రయివేటు బ్యాంకుల సంపత్తి ఉపయోగపుట్టు ప్రభుత్వము అజ్ఞాయిషీ అధికారాలు వినియోగించవచ్చునన్నారు. దేశములోని ధనసంపత్తి ద్వారా అభివృద్ధి కృషికి విధాపాత్మకమైన దెబ్బతీయడం నిరోధించడానికే బ్యాంకుల్ని జాతీయము చేయాల్సిందేనని మితవాద కమ్యూనిస్టు శ్రీ వంకా సత్యనారాయణ కోరారు.

ప్రత్యేకమైన దురుద్దేశముతో ప్రచురింపబడితే తప్ప రాష్ట్ర శాసనసభ శాసనమండలుల కార్యక్రమాల సరైన వార్తలు ప్రచురించిన పత్రికలకు రక్షణ ఉండాలన్న బిల్లును స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడు ప్రతిపాదించారు. ఆవులు, గేదెల వధను నిషేధించే బిల్లును ప్రవేశపెట్టేందుకు సభవారు శ్రీ తెన్నేటి విశ్వనాథానికి నేడు అనుమతించారు కూడా.

— ...

చెస్టర్ బౌల్స్ ప్రసంగంపై మీనన్ విమర్శ

అమెరికాచేయవలసినపని చేయలేదని తెలివిడి

న్యూఢిల్లీ, నవం 19

భారతదేశానికిస్తున్నసహాయంసరిగా వినియోగమౌతున్నదీ లేనిదీ అమెరికన్ పౌరులు పరిశీలించి తృప్తిపడాలనుకుంటున్నట్లు అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ (నిన్నటి ప్రసంగం) పేర్కొనడం భారత అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం తీసుకోవడంవంటిదని శ్రీ ఎ. కె. కృష్ణమీనన్ అన్నారు.

శ్రీ మీనన్ రోటరీక్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ ఇదంతా సహాయానికి షరతులుకాక మరేమిటని ప్రశ్నించారు. భారతదేశ విదేశాంగ విధానం ఎన్నడూ భారతప్రయోజనాలకు విరుద్ధంగా ఉండలేదని విదేశాంగ విధానమైన అది జాతీయ విధానమేనని శ్రీ మీనన్ తనసందర్భంగా ప్రస్తావించారు భారతదేశానికి అమెరికాకు మధ్య స్నేహసంబంధాలే ఉన్నాయి. అయినా మాది ఒకదేశమనీ మాదీఒక జాతి అనీ మేము ఏఅగ్రరాజ్యం దేశి పావులుకామనీ ప్రపంచానికి స్పష్టం చేయవలసినతరుణమిది అని శ్రీ మీనన్ అన్నారు.

హింగన్‌ఘాట్‌లో కార్మికుల మిల్లు మేనేజరు హత్య

పోలీసుకాల్పుల్లో ఒకనిమృతి:ఘర్షణలో మొత్తం 39 మందికి గాయాలు

నాగపూర్, నవం 19

వార్ధా జిల్లాలోని హింగన్‌ఘాట్ వద్ద హింసా చర్యలకు దిగిన కౌశిమిల్లు కార్మికులను చెదరగొట్టేందుకు ఈ సాయింత్రం పోలీసులు కాల్పులు జరుపగా ఒక కార్మికుడు చనిపోయాడు. మరో ఇద్దరు గాయపడ్డారు.

మిల్లు ఆవరణలోనే కార్మికులు మొహోటా మిల్లు జనరల్ మేనేజరు శ్రీ ఆర్. ఎన్. బాసుపై ఉదయం దౌర్జన్యం జరుపగా గాయాలతో ఆయన చనిపోయినట్లు కూడా పోలీసు అధికారి వెల్లడించారు.

కార్మికులతో ఘర్షణలలో 38 గురు పోలీసులు, ఆర్గురు మిల్లు అధికారులు గాయపడ్డారు కూడా. ఒక ఉద్యోగి సృహలేని పరిస్థితిలోపడి ఉన్నాడు.

గత రాత్రి నుండి మొహోటా మిల్స్‌లో బదిలీ రద్దయింది. ఈ రద్దును వ్యతిరేకిస్తూ ఈ ఉదయం కార్మికులు బరిసెలు, లాఠీలతో జనరల్ మేనేజర్ గదిలో తొరబడి ఆయనపై దౌర్జన్యం జరిపారు. పోలీసులువచ్చి లాఠీఛార్జి చేసినా ఫలితం లేకపోగా కాల్పులు జరుపవలసి వచ్చింది. వార్ధానుండి హింగన్‌ఘాట్‌కు అదనపు బలాలు రప్పించబడ్డాయనీ ఇప్పుడు పరిస్థితి అదుపులో ఉన్నదనీ తెలుపబడింది.

50 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

1966 సం. లో సాధారణ సెలవులు

హైదరాబాద్, నవం 19

తమ ఆధీనంలోని కార్యాలయాలన్నీ 1966లోఆదివారాలన్నింటినీ మూసివేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశించింది. ఈ దిగువ వ్యక్తం చేయబడిన దినాలను కూడా రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలన్నీ సాధారణ సెలవులుగాభావించి మూసివేయాలనికూడా ప్రకటించింది.

న్యూఇయర్ డే శనివారం 1 జనవరి, భోగి గురువారం 13 జనవరి, సంక్రాంతి శుక్రవారము 14 జనవరి, రంజాన్ సోమవారం 24 జనవరి, రిపబ్లిక్ డే, బుధవారం 26జనవరి, మహాశివరాత్రి శుక్రవారం 18 ఫిబ్రవరి, ఉగాది (తెలుగు సంవత్సరాది) బుధవారం 23 మార్చి, శ్రీరామనవమి గురువారం 31 మార్చి, బక్రీద్ శనివారం 2 ఏప్రిల్, మొహర్రం సోమవారం 2 మే, మిలాదినాబి శనివారం 2 జూలై, స్వాతంత్ర్యదినం సోమవారం 15 ఆగస్టు, జన్మాష్టమి బుధవారం 7 సెప్టెంబర్, దుర్గాష్టమి శుక్రవారం 21 అక్టోబరు, మహార్నవమి శనివారం 22 అక్టోబరు, నరకచతుర్దశి శుక్రవారం 11 నవంబరు, దీపావళి శనివారం 12 నవంబరు.

ఈదిగువపండుగలుఎలాగూ రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినాలుగా ప్రకటించిన దినాలలో రావడంవలన వాటిని ప్రత్యేకంగా పైన పేర్కొన్న జాబితాలో చేర్చలేదు.

వసంత పంచమి ఆదివారం 6 మార్చి, వినాయకచవితి 18 సెప్టెంబరు, మహాత్మా గాంధీ జన్మదినం 2 అక్టోబరు, విజయదశమి 28 అక్టోబర్, క్రిస్మస్ 25 డిసెంబర్.

పైన పేర్కొన్న సెలవులు కాక 1966లో యీ దిగువ వ్యక్తం చేసిన పండుగలలో ఏరెండు పండుగలకైనా మత సంస్థలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులుసెలవులు వాడుకోవచ్చు. ఈ ఐచ్ఛిక సెలవులను వాడుకోదలచిన సందర్భంలో ముందుగా తమ అధికారులకు దరఖాస్తుచేస్తే వారు మంజూరు చేస్తారు.

రాష్ట్రప్రభుత్వోద్యోగులకు 1966 సంవత్సరానికి ఐచ్ఛిక సెలవులు.

కనుము శనివారం 15 జనవరి, తైలతులిదీర్ పబెకాదర్ గురువారం 20జనవరి, గుడ్ ఫ్రైడే శుక్రవారం 8 ఏప్రిల్, తైశాఖి బుధవారము 13 ఏప్రిల్, తమిళ సంవత్సరాది గురువారము 14 ఏప్రిల్, అరబీయిన్ శుక్రవారము 10 జూన్ రబీ-ఉల్-సాని శనివారం 30 జూలై. ఓణం సోమవారం 29 ఆగస్టు, ఆవిర్భావం రోజు సోమవారం 29 ఆగస్టు, శ్రావణపూర్ణిమ పార్సి కొత్త సంవత్సరాది మంగళవారం 30ఆగస్టు, శ్రీకృష్ణజయంతి గురువారం 8 సెప్టెంబరు, మహాలయఅమావాస్య గురువారం 13 అక్టోబరు, గురునానక్ జన్మదినం సోమవారం 28 నవంబరు, షబెరాత్ మంగళవారం 29నవంబరు, తైకుంఠ ఏకాదశి శుక్రవారం 23 డిసెంబరు, క్రిస్మస్‌ఈవ్ శనివారం 24 డిసెంబర్, బాక్సింగ్ డే సోమవారం 26డిసెంబర్

ఈ దిగువపండుగలు ప్రభుత్వకార్యాలయాలకు సాధారణ సెలవుదినాలుగా ప్రకటించిన దినాలలోనే రావడం వల్ల ప్రత్యేకంగా ఐచ్ఛిక సెలవుల జాబితాలో ప్రకటించలేము.

మహావీర జయంతి ఆదివారము 3 ఏప్రిల్, శివ మొహర్రం ఆదివారము 1మే, కుర్దాద్ పార్సి ఆదివారం 4సెప్టెంబరు, పార్సిమిరాజ్ శుక్రవారము 11 నవంబరు.

రాష్ట్రములోని విద్యా సంస్థలకు, పబ్లిక్ వర్క్సుశాఖ వివిధ విభాగాలలోని పనివారలకు, రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోని పారిశ్రామిక వ్యవస్థలకు ఈ సాధారణ సెలవులు వర్తించవని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సంస్థలకు వర్తించే సెలవులకుసంబంధించిప్రత్యేక ఉత్తరులను సంబంధిత శాఖలు జారీ చేస్తా .

నెగోషిబిల్ ఇన్‌స్ట్రుమెంటు చట్టంకింద ప్రకటించబడిన సెలవులు

1881వ సంవత్సరపు నెగోషిబిల్ ఇన్‌స్ట్రుమెంటు చట్టం "వివరణ"లో సెలవు దినాలుగా నిర్వచించబడిన ఆదివారాలకు తోడు, 1966 సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో దిగువతెలిపిన రోజులను సెలవుదినాలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది.

మాఘ సంవత్సరాది శనివారం 1 జనవరి, భోగి గురువారం 13 జనవరి, సంక్రాంతి శుక్రవారం 14 జనవరి, రంజాన్ సోమవారం 24 జనవరి, రిపబ్లిక్ దినోత్సవం బుధవారం 26 జనవరి, మహాశివరాత్రి శుక్రవారము 18 ఫిబ్రవరి, ఉగాది (తెలుగు) కొత్త సంవత్సరాది) బుధవారం 23 మార్చి, శ్రీరామనవమి గురువారం 31మార్చ

ప్రకటన

శ్రీ. శే. శ్రీ కె. వి. మహాలింగ్ కుమారుడనైన నేను శ్రీ కె. ఆనందరావును హైదరాబాద్ సైదాబాద్ సమీపమున ఈస్ట్ గా బ్రిడ్జ్‌రోడ్ పై గల గేటు నెం. 17-2-628, 628/1 ప్రహరీతోగల ఇంటి స్థలమును పాతముల్‌కపేట నివాసి శ్రీ. శే. శ్రీ మహమ్మద్ అలంసాబ్ కుమారుడు డా॥ గులామ్ మొహియుద్దీన్ సాబ్‌కు దాదాపు దానిని కొనుటకు నిశ్చయించుకొనైనది. కావున పై ఆస్తికి ఎవరికైన వివిధమైన ఆక్షేపణవున్న యెడల అట్టివారు తమ అభ్యంతరముల దిగువ అడ్రసుకు ప్రకటన తేదీనుండి వారం రోజులలోపు అందజేయవలెను.

ఇట్లు,

కె. ఆనందరావు,

C/o శ్రీ ఎమ్. దిలావర్ అలీ ఇంటి నెం. 17-2-598, మెహిదిపురా సైదాబాద్ హైదరాబాద్-28 ఆం.ప్ర

సెంట్రల్ రైల్వే

విద్యుత్ శాఖ

టెండర్ నోటీస్

టెండర్ నెంబర్లు SC L.T 2/SO/65 మరియు SC. L. T. 8 SO/65 ల కొటేషన్లు స్వీకరించే ఆఖరు తేదీని (యీశాఖాలయమునకు 22-11-65 లోపు అందవలసినవి) 20-12-65 వరకు పొడిగించబడింది: టెండర్ డాక్యుమెంట్లు 18-12-65 సా॥ 18-0 వరకు పొందవచ్చును. టెండర్లు 20-12-65 మధ్యాహ్నం 18-0 గం॥ వరకు తీసుకొని, అదేరోజు సా॥ 15-0 గం॥ తెరువబడును.

ప్రముఖ ప్యాలెస్ యొక్క అందమైన వస్త్రముల సేకరణ

సేకరణదార్లు తప్పక సేకరించండి

ఆబిడ్ రోడ్, మూసాబిల్డింగ్‌లో

1965 నవంబర్ 21, 22 తేదీలు

2 రోజులు గొప్ప వేలం

నేడు తనిఖీ రేపు ఉ॥ 10-0 గం॥ నుండి అమ్మకం ప్రారంభం.

జె. మూసా & సన్స్ ఆక్షనీర్స్

మూసా బిల్డింగ్ బ్రాంచి

ఆబిడ్ రోడ్, హైదరాబాద్ (ఆం.ప్ర.)

ఫోన్: 41849

అంజలి

నేడు, రేపు

ఉ॥ 10-30 కు ఆటలు

పెళ్లి సందడి

డా॥ నాగేశ్వరరావు, బి. సరోజాదేవి అంజలి, గుమ్మడి, చలం, ఆర్. నాగేశ్వరరావు.

రేట్లు: 50పై. రు.1/- 1-40, 1-80

---

4 వ సంయుక్త వారం

కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ కూర్చిన శ్రవణపేయమైన సంగీతం

శ్రీ పిక్చర్స్:

సహేలి

డా॥ ప్రదీప్‌కుమార్, కల్పన, విజయచౌదరి, రాజేంద్రనాథ్, సులోచనాఛటర్జీ, బాల్లు.

దర్శకత్వం:

అర్జున్ హింగోరాని

రాయల్ మనోహర్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు మాటినీ - నాంచేరి

—జూనియర్ పిక్చర్స్ రిలీజ్.

రాంధ విశ్వావసు సం॥

కార్తీక కృష్ణ ద్వాదశి

ఉ 11-27 చిత్త రా 2-11

ఉవ 10-31 మొ: 12-5 వరకు

(శాలివాహనశకము: 29-8-1887)

20-11-1965 శనివారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

20 నవంబరు 1965 శనివారం

మనమన్యులు

—o—

ఢిల్లీలో రెండు రోజులపాటు జరిగిన రాష్ట్ర గవర్నర్‌ల సమావేశములో దేశములోని ఆర్థిక, ఆహార పరిస్థితులు సమీక్షించబడినవి; ఆర్థిక, ఆహార పరిస్థితులను గురించి వివరమైన సమీక్ష అయిన తరువాత రెండు రోజులపాటు జరిగిన గవర్నర్‌ల సమావేశము ముగిసినది. గవర్నర్‌ల సమావేశములో ఆర్థిక, ఆహార పరిస్థితిని గురించి జరిగిన చర్చలో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖా మంత్రి శ్రీ కృష్ణమాచారి, ఆహార వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, పరిణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా పాల్గొనినారు. దేశము క్లిష్టమైన ఆర్థిక పరిస్థితిని యెదుర్కొనుచున్నదని, అయినప్పటికిని తాను ఆందోళన చెందడము లేదని ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి గవర్నర్‌ల సమావేశములో వెల్లడించినారు. విదేశాలు మనకు ఆర్థిక సహాయాన్ని ఆపివేయడమువలన విదేశీ ద్రవ్యమారక పరిస్థితి చాల గడ్డుగా తయారయినదని, యిది మన పరిశ్రమలను దెబ్బతీయడమేగాక, మన బడ్జెటు మీద గూడా దీని ప్రభావము ఉండగలదని ఆర్థిక మంత్రి వివరించినారు.

గవర్నర్‌ల సమావేశములో ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి వెల్లడించిన వివరాల ప్రకారము నిజముగానే మన దేశము అత్యంతక్లిష్ట పరిస్థితిని యెదుర్కొనుచున్నది. ఈ విషయము యింతకు ముందు గవర్నర్‌ల సమావేశములో రాష్ట్రపతి చేసిన ప్రసంగములో గూడా స్పష్టమైనది. శ్రీ కృష్ణమాచారి చెప్పినట్లు యీ క్లిష్ట పరిస్థితిలో, యెటువంటి షరతులు లేకుండా సోవియట్ రష్యా మనకు అన్ని రంగాలలోను సహాయము చేయడానికి ముందుకు రావడము యెంతో ఆశావహమైనది. అయితే యే దేశము సహాయము చేసినప్పటికిని, చేయకపోయినప్పటికిని మన దేశపు ఆత్మగౌరవాన్ని నిలుపుకొనడానికొరకు మన వనరులకు, అవకాశాలకు అనుగుణంగానే మనము జీవించడము చాల ముఖ్యము; యిదే విషయాన్ని నొక్కి చెప్పుచు వీలయినంత పొదుపుగా జీవించి, రాష్ట్రాలన్నీ ఆర్థిక క్రమశిక్షణను పాటించవలెనను కేంద్ర ఆర్థిక మంత్రి విశదపరచినారు. ఈ రోజు యిది మిక్కిలి ప్రధాన కర్తవ్యమని చెప్పక తప్పదు.

వర్షాలు అనుకూలించని కారణంగా పంటలు దెబ్బతిన్నవని, అందువలన దేశపు ఆహార పరిస్థితి గూడా యీసారి చాల క్లిష్టముగానే ఉండగలదని, యీ క్లిష్ట పరిస్థితిని యెదుర్కొనడములో రాష్ట్రాలు గురుతరమైన పాత్రను నిర్వహించవలసి యున్నదని ఆహార శాఖా మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపినారు. ఆహార సమస్య యెంతో మెలకువతో, సమర్థతతో యెదుర్కొనవలసినట్టిది. గవర్నర్‌ల సమావేశము అభిప్రాయపడినట్లు ఆహార సమస్య జాతీయ ప్రాతిపదిక మీద, కేంద్రము — రాష్ట్రాల మధ్య సమన్వయ సహకారాలతో పరిష్కారము కావలసియుండును. ఆహారముతో పాటు మంచినీరు గూడా కొన్ని ప్రాంతాలయందు కరువు కాగలదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పినందువలన ప్రభుత్వ సిబ్బంది మరింత జాగ్రత్తగా వ్యవహరించవలసియున్నది. చాల మంది గవర్నర్లు అభిప్రాయపడినట్లు ఎరువులు, మేలు రకపు విత్తనాలు; పంపుసెట్లు తదితర పరికరాలు రైతులకు అధికముగా సత్వరముగా అందవలసియుండును. పటిష్ఠమైన చర్యల ద్వారా ఆహార సమస్య పరిష్కారము జరిగినచో మన ఆర్థిక పరిస్థితి గూడా తప్పనిసరిగా మెరుగు పడగలదు.

— —

రొడీషియాలో ఐక్యఅరబ్ రిపబ్లిక్ యుద్ధ స్థితి

కైరో, నవం 19

రొడీషియాలోని అక్రమ ప్రభుత్వముపై ఐక్యఅరబ్ రిపబ్లిక్ యుద్ధ పరిస్థితిలో ఉన్నదని సూయజ్ కాలువ ద్వారా రొడీషియాకు సరఫరాఅయ్యే అన్ని సరుకులను తమ ప్రభుత్వం స్వాధీనం చేసుకోగలదని ప్రెసిడెంట్ నాసర్ నేడు ప్రకటించారు.

రొడీషియా సమస్యపై బ్రిటిష్ ప్రభుత్వం కపట విధానాన్ని అనుసరిస్తున్నదని ఏడెన్‌లో రాజ్యాంగాన్ని రద్దుచేసి అక్కడి మంత్రివర్గాన్ని తొలగించి నటుల రొడీషియాలో ఎందుకు చేయగూడదని నాసర్ అడిగాడు.

……

చైనా సైనిక బలంపై అంచనాలు

లండన్, నవం 19

చైనా రెగ్యులర్ సైన్యం 2486 వేలుండవచ్చని లండన్ కేంద్ర పరిశోధనల సంస్థ ఏడవ వార్షిక రిపోర్టులో అంచనా వేయబడింది. టిబెట్‌లో 15డివిజన్‌ల చైనాసైన్యం ఉన్నదని ఇందులో కనీసం ఆరు డివిజన్‌లయినా భారతదేశం నేపాల్ సిక్కిం భూటాన్ సరిహద్దులలో ఉంచవచ్చని ఈనివేదికలో లెక్కకట్టబడినది. టిబెట్‌లో చైనీయులు 25 విమానాశ్రయాలు గాని లేక విమానాలు దిగే స్థలాలను గాని నిర్మించారు. ఇందులో కనీసము రెంటిలో సయినా తేలికరకం బాంబర్ విమానాల ఉపయోగానికి తగిన సౌకర్యాలు కలవు. చైనానుండి టిబెట్ మీదుగా హిమాలయాలవరకు 7 టన్నుల బరువును తీసుకొనివెళ్ళుటకు తగిన శాఖశక్తి గల రోడ్లను చైనీయులు నిర్మించారు. నేపాలు నుండి కాశ్మీర్ వరకు మరో తేలికరకము రోడ్డును వేశారు.

— —

ఆహార పరిస్థితిపై లోకసభ చర్చ

డిసెంబరు 1,2 తేదీలలో

న్యూఢిల్లీ, నవం 19

డిసెంబరు 1,2 తేదీలలో లోకసభ దేశ ఆహార స్థితిని చర్చించగలదు. దేశపు వివిధ భాగాలలో ఏర్పడిన కాటక పరిస్థితులనుగూర్చి లోకసభ ప్రత్యేకంగా చర్చించాలని దీనినిఆహార పరిస్థితిపై జరిగే సాధారణ చర్చలో కలుపరాదని పలువురు సభ్యులు కోరారు. ఆహారమంత్రి సుబ్రహ్మణ్యం కాటక పరిస్థితి, ఆహార సమస్య లేదు కాదని రెండూ ఒకసమస్యలోని భాగాలేనని రెంటినీ కలిపి చర్చించవచ్చునన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

సోవియట్ యూనియన్‌తో మరో వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, నవం 19

1966నుండి నాల్గు సంవత్సరాలకై కొత్తగా వాణిజ్య ఒప్పందాన్ని చేసుకొనుటకు తుది సంప్రదింపుల నిమిత్తం ఢిల్లీకి సోవియట్ ప్రతినిధి వర్గము త్వరలో రాగలదు. వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. వి రామస్వామి నేడు లోకసభలో ఈసమాచారాన్ని తెలిపారు.

ప్రస్తుతం ఉభయదేశాల సాధారణ వ్యాపారం రు. 75కోట్లుఉన్నది. దీనిని ద్విగుణీకృతం చేయాలని ఈఒప్పందం చేసుకొనబడుతున్నది.

నెల్లూరు జిల్లా కావలి కళాశాలలో ఈనెల 18 వ తేదీన నెహ్రూ జయంత్యుత్సవాల సందర్భంగా జరిగిన సింపోజియంలో న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగించారు. ఈగోష్ఠికి అమెరికన్ కౌన్సిల్ జనరల్ డా॥ అల్బర్టు బి. ఫ్రాంక్లిన్ అధ్యక్షత వహించారు.

1966 సంవత్సర అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాద్, నవం 19

1966 సంవత్సరం జనవరి 1 తేదీ నుండి ప్రారంభించనున్న అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో ప్రతి సంవత్సరంవలెనే పాల్గొనవలసిందిగా ప్రభుత్వమునకు చెందిన అన్ని శాఖల వారిని రాష్ట్ర ప్రభుత్వము ఆదేశించింది.

పారిశ్రామిక శాఖ వారు కూడా ప్రభుత్వ ఉద్యమాలను ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించవలసిందిగా ఆదేశించారు.

రోడ్ రవాణా సంస్థవారు, హిందూస్థాన్ యంత్రపరికరాల సంస్థవారు పెద్ద పెద్ద పవిలియన్లు పెట్టదలచి వారికి స్టాల్సుకూడా స్థలాలు కేటాయించవలసిందిగా ఎగ్జిబిషన్ అధికారులను కోరారు.

విద్యా, సాంస్కృతిక విలువలుగల 140 పైగా స్టాల్సుతో అలరారు ఈ ఎగ్జిబిషన్ ఒక పెద్ద వ్యాపార కేంద్రంగాను వివిధ వినోదాలకు ఆటపట్టుగా పరిణమిస్తున్నది.

ఇంతకు పూర్వకంటె ఈ సంవత్సరం మరింత ఆకర్షణీయం చేయు దృష్ట్యా ఎగ్జిబిషన్ సంఘం వారు ఎగ్జిబిషన్ కార్యక్రమానికి తుది మెరుగులు దిద్దుతున్నారు.

… —

హుజూర్‌నగర్-కోదాడ్‌లలో బాలల దినోత్సవం

హైదరాబాద్, నవంబరు 19

హుజూర్‌నగర్, కోదాడ పంచాయత్ సమితుల అధ్వర్యాన తాలూకా స్థాయిలో బాలల దినోత్సవ సందర్భాన ఒక పంచాయత్ గోష్ఠి ఏర్పాటు చేయబడింది.

రాష్ట్ర పంచాయత్ రాజ్ చేంబర్ అధ్యక్షుడు, యం. యల్. ఏ శ్రీ కె వేణుగోపాల్ రావు ఈ సభకు అధ్యక్షత వహించారు.

పంచాయత్‌రాజ్ శాఖామంత్రి శ్రీ యం. యన్. లక్ష్మీనరసయ్య ఈ గోష్ఠి నేర్పాటు చేసిన వారిని అభినందిస్తూ, పంచాయత్ సమితుల అధ్యక్షుల విధులను వివరిస్తూ, ప్రభుత్వం ప్రాంతానికి గ్రామ పంచాయత్ ప్రతిపదికగాన పంచాయత్ అధ్యక్షులు వారి విధులను సక్రమంగా నిర్వహించాలని ప్రబోధించారు.

తర్వాత 17 వేల రూపాయలు వెచ్చించి నిర్మించిన కోదాడ్ పంచాయత్ ఘర్‌కు మంత్రి ప్రారంభోత్సవం జరిపారు.

ఖమ్మంలో

ఖమ్మంలో బాలల దినోత్సవ సందర్భాన ఖమ్మం పోలీసు సూపరింటెండెంటు జిల్లా భారత్ స్కౌట్లు గైడ్ సంఘం వారు ఏర్పాటు చేసిన స్కౌట్ల గైడ్ల ర్యాలీ నొకదానికి ప్రారంభోత్సవం జరిపారు.

నయాబజార్ ఉన్నత పాఠశాల గ్రౌండ్సులో ఏర్పాటు చేయబడ్డ ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖాధికారిని కుమారి బి. టి. అక్లేష అధ్యక్షత వహించిరి.

ఎల్లందు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల బాలికలర్యాలి సమావేశానికి ఖమ్మం స్కూళ్ళ ఇన్స్పెక్టరు శ్రీ పి. వి. రామకృష్ణరావు అధ్యక్షత వహించారు.

ఆదిలాబాదులో

వెనుకబడ్డ, కాటక ప్రదేశమైన ఆదిలాబాద్ జిల్లా ప్రజలు ఎన్ని బాధలు పడుతున్నప్పటికీ అధికాహారోత్పత్తి చెయ్యాలని బాలల దినోత్సవ సందర్భాన తీర్మానించారు.

ఈ సందర్భంలో జిల్లా కలెక్టరు శ్రీ రంగారావు మాట్లాడుతూ, తక్కువ ఆదాయ వర్గం వారి గృహ నిర్మాణ విషయం వచ్చినప్పుడు ప్రజలు తమ తమ గృహ దొడల్లో కూరగాయలు పండించుట గట్టిగా చెప్పారు.

ఆదివాసీ పిల్లల ఉరేగింపు జరిపి వారికి మిఠాయిలు పంచి పెట్టారు.

ఆంధ్ర నుండి 30 వేల టన్నుల అరటి పండ్ల ఎగుమతి

అవకాశాలు కలవని శాసన సభలో మంత్రి ఎ. సి. వెల్లడి

హైదరాబాద్, నవం 19

అరటి మరియు ఇతర ఫలాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ మద్రాస్ పండ్ల ఎగుమతుల ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ ముప్పది వేల టన్నుల అరటి పండ్లను ఎగుమతి చేయగలదని రాష్ట్ర వ్యవసాయ మంత్రి ఎ. సి. సుబ్బారెడ్డి నేడు శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు. అరటి పండ్లఎగుమతికై శీతకరణ సౌకర్యాలు గల నౌక అవసరమవుతుందన్నారు.

దక్షిణాది రాష్ట్రాలగు ఆంధ్రప్రదేశ్ మైసూర్ కేరళ మద్రాస్‌లకై ఈ కార్పొరేషన్ గత జూన్‌లో ఏర్పరచబడినది. ఆంధ్ర ఇతర దక్షిణాది రాష్ట్రాలు ఈ సంస్థ ద్వారా విదేశాలకు అరటి పండ్ల ఎగుమతికి ప్రయత్నిస్తున్నాయి.

….

నిజామాబాద్‌లో రక్షణ కృషి

నిజామాబాద్, నవం 19

నిజామాబాదుజిల్లా రక్షణసంఘము ఇటీవల జిల్లాకలెక్టరు శ్రీ యం. యస్. వీరరాఘవన్ అధ్యక్షతన సమావేశమైంది.

ఈసమావేశంలో జిల్లా రక్షణ సంఘానికి సంబంధించిన ప్రచారణ, ప్రచార ఉపసంఘం, పౌరరక్షణ ఉపసంఘం, రక్షణనిధి ఉపసంఘం, సంక్షేమ సంఘాల కార్యక్రమాల్ని సమీక్షించడమైంది

ఈసంఘంవారు ప్రతి బ్లాక్ 1000 తులాల బంగారాన్ని సేకరించి బంగారు బాండ్లలో పెట్టుబడి పెట్టాలని వారి లక్ష్యంగా నిర్ణయించారు.

వీరు రక్షణనిధికి విరాళాలు పోగు చేయుటకు కార్యక్రమాన్ని నిర్ణయించారు.

రైఫిల్ శిక్షణ, హోంగార్డుల లో చేరాలని ఉద్యోగేతరులను పోలీసు సూపరింటెండెంటు ప్రబోధించారు.

పౌర సంబంధాల ఉద్యోగి 19 5 అక్టోబరు నెలలో 15 చలనచిత్రాలను 12 బుర్రకథలను ఏర్పాటు చేయబడ్డాయని ప్రచారణ ప్రచార ఉపసంఘం వారిచే 10 సమావేశాలు ఏర్పాటు చేయబడ్డాయని, 500 ప్రాతమాగజైన్లను జవాన్లకు పంపుదృష్ట్యా సేకరించబడ్డాయని వివరీకరించారు.

రక్షణ విరాళాలు

గత సోమవారం ఏర్పాటుచేయబడ్డ నిజామాబాదుజిల్లా రక్షణసంఘ సమావేశంలో జిల్లాకలెక్టరు శ్రీ యం. యస్. వీరరాఘవన్ 1000 రూపాయలు రక్షణబాండ్లను కొన్నారు.

నిజామాబాదు రక్షణసంఘ ఉద్యోగ ఉద్యోగేతర సభ్యులు 1000 తులాల బంగారము 18 0 రూపాయలు రక్షణబాండ్లలో పెట్టుబడి పెట్టారు. యం.యల్ ఎ శ్రీ హరివారాయణ్ 250 గ్రాముల బంగారము జిల్లా పరిషత్ ఛయిర్మన్ శ్రీ కె. ఆర్. జి. రెడ్డి, యం. యల్. ఎ శ్రీ నాగశ్రీ తమ్మేవార్, శ్రీ రామనాథ్ తమ్మెవార్, శ్రీ వార్ల లింగయ్య, తలా 100 గ్రాముల బంగారము శ్రీ బి. శ్రీనివాసులు 75 గ్రాముల బంగారము పెట్టుబడిపెట్టారు.

జంబికుంటలో నెహ్రూ జయంతి

కరీంనగర్, నవం 19

నవంబర్ 14వ తేదీన సాయంత్రం కరీంనగరంజిల్లాకు చెందిన జంబికుంట శాఖా గ్రంథాలయము పక్కమున గ్రంథాలయ ఆవరణలో శ్రీ పి.యస్ కృష్ణస్వామి అధ్యక్షతన నెహ్రూ జయంతి సమావేశము జరిగినది. జిల్లా

జ్వలిస్తున్న దేశ రక్షణ కాంక్ష

టాక్సీ డ్రైవరు ఉదాహరణ

బొంబాయి, నవం 19

కులమత వివక్షతలు లేకుండా దేశ సేవ చేయాలని ప్రతి ఒక్కరిలో తీవ్రకాంక్ష జనులుదేరిన దనడానికి మరొక్క ఉదాహరణ టాక్సీ డ్రైవరు బులాంద్‌ఖాన్‌లో లభించింది. ఢిల్లీవాడిలో రక్షణకు సంబంధించిన స్టాల్‌ను ఏర్పాటు చేయడానికి ఈయని టాక్సీలో సామగ్రి తీసుకొనిపోగా ఆ విషయాన్ని తెలుసుకున్న బులాంద్‌ఖాన్ సవినయంగా తనకు చార్జీ చెల్లించాల్సిన పని లేదని ఈ విధంగానైనా దేశ రక్షణకు తనను తోడ్పడనివుమని కోరారు.

— …

ఫక్రూన్ల స్వాతంత్ర్య పోరాటం

నిర్విరామంగాకొనసాగుతుందని సయ్యద్ నాజర్ బర్నే ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 19

ఫక్రూన్ జిర్గా-ఎ-హింద్ కార్యదర్శి సయ్యద్ నాజర్ బర్నే ఈ వేళ ఒక పత్రికా ప్రకటనలో ఫక్రూనులు తమ దాస్యవిముక్తికయి నిరంతరపోరాటం సాగిస్తారనీ ఫక్రూనులు పూర్వం బ్రిటిష్ ప్రభువుల బెదిరింపులకే లొంగలేదనీ ఆ విధంగానే ఈ నాడు కూడా అమూల్‌కు దాసోహమనడం జరగదనీ వెల్లడిచేశారు. భారతపాకిస్తాన్ దేశాల మధ్య వచ్చిన సంఘర్షణకుసంబంధించిన వాస్తవాలను అరబ్ రాజ్యాలు గుర్తించాలనీ, పాకిస్తాన్ తప్పుడు ప్రచారానికి వారు మోసపోరాదని జోర్డాన్ ప్రతినిధి వాస్తవాన్నీ, న్యాయాన్నీ గుర్తించక కేవలం బ్రిటిష్‌వారికి అనుకూలమైన ధోరణి అవలంబించాడనీ ఇది గర్హించవలసిన విషయమనీ ఆయన అన్నారు. భద్రతాసమితిలో ఖుట్టో అసత్యకరం గా ప్రవర్తించినందుకు ఆయన తీవ్రంగా నిరసించారు ---

పిప్పరయువశ్రీ నాటక కళాపరిషత్తు

పిప్పర, నవంబరు 19

తా7-11-65 సా॥4గం॥ టలకు పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెం తాలూకా పిప్పర యువశ్రీ నాటక కళాపరిషత్తు పంచాయతీ కార్యాలయములో శ్రీ తుమ్మలవల్లి సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతను సమావేశమై ద్వితీయవార్షికోత్సవాలు జరిపే సందర్భములో నాటక పోటీలు తేది జనవరి 9 నుండి 12 వరకూ నిర్వహించాలనీ యావదాంధ్రదేశం నుండీ ప్రవాసాంధ్రులనుండి నాటకసమాజాల నుండి తేది డిసెంబరు 10 వరకూ దరఖాస్తులు స్వీకరించుటకున్నూ ప్రసిద్ధనటశేఖరులైన శ్రీగుమ్మడివేంకటేశ్వరరావుగారిని సన్మానించుటకున్నూ-వివిధరంగాలల్లో సుప్రసిద్ధులైన పెద్దలను ఆహ్వానించాలనీ తీర్మానించారు.

లోకల్ బోర్డు అధారిటీ ఛయిర్మన్ శ్రీ బి. వెంకటరామారావు స్వర్గీయ నెహ్రూ జీవిత విశేషములను వివరిస్తూ వారి విదేశ విధానములోని విశిష్టతవల్ల నేడు మనము విజయము సాధించుటకు గలిగామనియు, మనము జాతీయ సమైక్యతను పెంపొందించుటకు గలిగామనియు అన్నారు. వారి స్మరించుకొను సందర్భమున దేశ రక్షణకై మన మన్నివిధముల సంసిద్ధులై యుండగలమని ప్రతిజ్ఞ చేయవలెననియు అన్నారు. గ్రంథాలయాలు దేశరక్షణకు ప్రజలు భాగస్వాములగునట్లు జాగృతి చేయుటకు మంచి సాధనములనియు యువకులను సంబోధించారు. ఒకప్పుడు స్వాతంత్ర్య సమరపార్టీకై గ్రంథాలయాలు అమోఘమైన కృషిచేసిన విధముగనే నేడు కూడా గ్రంథాలయముల ద్వారా యువకులు జ్ఞానసంపదను పొందుచుకొని దేశరక్షణకు తోడ్పడ గలరను ఆశాభావమును ప్రకటించారు.

రెండు ప్రదేశాలలో నూనెగనులు లభ్యం

న్యూఢిల్లీ, నవం 19

కాంబేకు దాదాపు పన్నెండుమైళ్లు తూర్పునగల కథానావద్ద మరియు అస్సాంలోని బ్రహ్మపుత్రా లోయలో నూనెగనులు ఉన్నటుల స్పష్టమైందని నేడు రాజ్యసభలో పెట్రోలియం మరియు కెమికల్స్ శాఖ మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ తెలిపారు. కథానా ప్రాంతములో మరికొన్ని బావులత్రవ్వి పరీక్షించాల్సి ఉన్నదన్నారు.

…….

